# విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 20 జూన్ 2025 8 పేజీలు

## రైతులు భయపడొద్దు మోసపోవద్దు

- మనది రైతు ప్రభుత్వం
- నల్ల బర్లీ పొగాకు చివరి ఆకు వరకు ప్రభుత్వమే కొనుగోలు
- మంత్రి అచ్చెన్నాయుడు

**విశాలాంధ్ర - పర్చూరు :** పర్చూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన నల్ల బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రిబ్బన్ కత్తిరించి గురువారం ప్రారంభించారు. ముందుగా పర్చూరు ప్రధాన కూడలి నుంచి మార్కెట్ యార్డ్ వరకు రైతులు నిర్వహించిన ర్యాలీలో మంత్రి పాల్గొన్నారు. పుష్పాలతో ఆయనకు ఘనంగా ఆహ్వానం పలికారు. మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రం గోదామును ఆయన పరిశీలించారు. రైతులు భయపడొద్దని కూటమి ప్రభుత్వం భరోసాగా ఉంటుందని, దళారుల చేతుల్లో మోసపోవద్దని సూచించారు. హెచ్‌డిఆర్, హెచ్‌డిఎం రకం బ్లాక్ బర్లీ పొగాకు ఒక క్వింటా ధర రూ.12వేలు, హెచ్‌డిఎక్స్ రకం పొగాకు ఒక క్వింటా రూ.6వేలు ధరతో మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి ప్రకటించారు. నల్ల బర్లీ పొగాకును రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా కొనుగోలు చేస్తుందని మంత్రి అచ్చంనాయుడు తెలిపారు. 90శాతం రాయితీపై స్ప్రింక్లర్లు, బిందు సేద్యానికి సంబంధించిన యంత్రాలను పంపిణీ చేశామన్నారు. గత ధాన్యం కొనుగోలు బకాయిలు రూ.1,650 కోట్లను చెల్లించామన్నారు.గడిచిన ఖరీఫ్,రబీ సీజన్లో రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేసిందన్నారు. ఈ సంవత్సరంలో మిర్చి,మామిడి, కొబ్బరి,బ్లాక్ బర్లీ పొగాకు పంటలకు తీవ్ర సమస్య వచ్చిందన్నారు.మిర్చి ధర తగ్గకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రణాళిక బద్ధంగా మద్దతు ధరతో కొనుగోలు చేశారన్నారు.బ్లాక్ బర్లీ పొగాకు పంటను సాగు చేయాలని రైతులపై ఒత్తిడి తెచ్చిన కంపెనీలు ఇప్పుడు దిగుబడి రాగానే చేతులెత్తేశాయని ఆరోపించారు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ముందుకు వచ్చి రైతులకు అండగా నిలిచిందన్నారు. చరిత్రలో మిగతా 2 లో ...

## యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం

కలెక్టర్ జె.వెంకట మురళి

**విశాలాంధ్ర - చీరాల :** యోగా వలన మానసిక స్థితి, శరీర దారుఢ్యం, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. మండలంలోని చీరాల వాడరేవు రోడ్‌లోని నగలవనంలో యోగా అవగాహన కార్యక్రమమును నిర్వహించారు. యోగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, చీరాల శాసనసభ్యులు ఎం.మాలకొండయ్య పాల్గొని యోగాసనాలు వేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రపంచం అంతా జరుపు కుంటుం దన్నారు. యోగా అత్యంత ప్రాచీనమైన భారతదేశంలో రూపొందించిన ప్రక్రియ అని ఆయన తెలిపారు. యోగాను ఎన్నో సంవత్సరాల కిందట ఋషులు, పూర్వీకులు రూపకల్పన చేశారన్నారు. దైనందిన జీవితంలో మానవులందరూ యోగాను సాధన చేస్తే శరీరం ఆరోగ్యంగా, మానసిక స్థితి సమతుల్యతతో అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఇటువంటి యోగ ప్రక్రియను భారతదేశానికే పరిమితం కాకుండా ప్రపంచానికి పరిచయం చేస్తే బాగుంటుందని,ప్రపంచమంతా యోగ పట్ల ఆకర్షితులు అవ్వటానికి అంతర్జాతీయ యోగా దినోత్సవం పనికి వస్తుందని భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితికి ప్రతిపాదించారని తెలిపారు. అందుకు ఐక్యరాజ్యసమితి ఆమోదించి మిగతా 2 లో ...


బదిలీ టీచర్ల జీతాలు ఆలస్యం చేయొద్దు 3 లో..

## సమగ్ర వివరాలతో ఐడీఆర్ఎన్ పోర్టల్

**విశాలాంధ్ర-ఒంగోలు :** విపత్తులను సమర్థముగా ఎదుర్కొనేలా అవసరమైన సమాచారంతో ప్రత్యేకంగా ఐ.డి.ఆర్.ఎన్ (ఇండియన్ డిజాస్టర్ రిసోర్స్ నెట్వర్క్) పోర్టల్‌ను రూపొందించినట్లు కేంద్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ వెబ్సైటుకు సంబంధించి గురువారం అన్ని జిల్లాల విపత్తుల నిర్వహణ అధికారులతో వెబ్ ఎక్స్ సమావేశం నిర్వహించింది. ప్రకాశం భవనం నుంచి డిఆర్ఓ బి.చిన ఓబులేసు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. విపత్తుల సమయంలో వివిధ రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం, సమన్వయం కోసం ఈ వెబ్ సైట్‌ను రూపొందించి నట్లు కేంద్ర అధికారులు తెలిపారు. విపత్తుల నిర్వహణ విధులతో సంబంధం ఉన్న అన్ని శాఖల అధికారులు తమ వద్ద ఉన్న పరికరాలు, మానవ వనరుల వివరాలను ఈ వెబ్ సైట్‌లో పొందుపరచాలన్నారు.

## సీపీఐ జిల్లా మహాసభలకు ముస్తాబవుతున్న దర్శి

సీపీఐ 17వ జిల్లా మహాసభలు 21,22,23 తేదీల్లో దర్శిలో జరుగనున్నాయి. ఈ మహాసభల జయప్రదానికి దర్శి సీపీఐ కార్యకర్తలు కృషి చేస్తున్నారు. గురువారం దర్శిని ఎర్రజెండాలతో, ఎర్ర తోరణాలతో అలంకరిస్తూ ముస్తాబు చేస్తున్నారు. ఈ మహాసభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య, మాజీ ఎమ్మెల్సీ సీపీఐ రాష్ట్ర నాయకులు పీజే చంద్రశేఖర రావు విచ్చేస్తున్నారు.

-విశాలాంధ్ర, దర్శి

## ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి

ఐవీ సుబ్బారావు

(వార్త మెయిన్‌లో)

## కంచర్ల రామయ్య మృతి

- సీనియర్ జర్నలిస్ట్‌గా, ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్‌గా సుపరిచితుడు
- గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స
- సంతాపం తెలిపిన ఏపీయూడబ్ల్యూజే నేతలు
- నేడు కందుకూరులో అంత్యక్రియలు

**విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు :** ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఈనాడు విలేకరిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని అనంతరం విద్యారంగంలో అడుగు పెట్టి కందుకూరులో ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేసి ఎంతో మందిని జర్నలిస్టులుగా విద్యావేత్తలుగా తీర్చి దిద్దిన కంచర్ల రామయ్య ఇక లేరు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం హైదరాబాదులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులు శుక్రవారం ఉదయం కందుకూరుకు తరలించనున్నట్లు తన కుమారుడు ఎంఎల్‌సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. ప్రజల సందర్శనార్థం శుక్రవారం ఆయన పార్థివదేహాన్ని కందుకూరులో ఉంచి శనివారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనాడు రామయ్యగా ప్రకాశం మిగతా 2 లో ...

## యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం

(మొదటిపేజీ తరువాయి)

జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. 2014 సంవత్సరం నుండి ఇప్పటి వరకు 172 దేశాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నారని తెలిపారు. యోగ పట్ల అనేక దేశాలు ఆకర్షితులై వారు యోగాను చేస్తూ వాటి ఫలాలను అనుభవిస్తున్నారన్నారు. గతంలో గుజరాత్ రాష్ట్రంలో లక్షా 53 వేల మందితో ఒక యోగ కార్యక్రమాన్ని నిర్వహించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో నమోదు అయ్యిందనిన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మన రాష్ట్రంలో అత్యంత భారీగా ఒక మాస్ యోగ నిర్వహించి చరిత్రను తిరగరాయడానికి జూన్ 21వ తేదీన విశాఖపట్నం ఆర్కే బీచ్ నుండి శ్రీకాకుళం వరకు 5 లక్షల మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో యోగా కార్యక్రమాలను మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 21న ఆంధ్రప్రదేశ్‌లో 2 కోట్ల మందితో ప్రతి జిల్లాలో, మండలంలో, గ్రామాలలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో రామాపురం బీచ్, సూర్యలంక బీచ్‌లలో పెద్ద ఎత్తున 10 వేల మందితో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 2047 సంవత్సరం నాటికి ఆర్థికంగా, సంక్షేమంగా భారతదేశం వికసిత్ భారత్ వైపు, రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేస్తుందని ఆయన తెలిపారు. యోగాంధ్రకు సమాంతరంగా ప్రజల దగ్గర సౌభాగ్యమే కాకుండా మంచి మనసు, శరీరం, ఆరోగ్యం ఉండాలనే ఉద్దేశంతో ముందుకు వెళు్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌తో పాటు యోగాంధ్రగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్య మంత్రి పనిచేస్తున్నారన్నారు.

ఈ సందర్భంగా చీరాల ఎమ్మెల్యే ఎం. మాలకొండయ్య మాట్లాడుతూ యోగాను అలవాటు చేయడానికి ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో భారీ ఎత్తున 5 కోట్ల మందితో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, డిఆర్‌డిఎ పిడి శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ బి.శ్రీనివాసరావు, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్ నాయుడు, జిల్లా అధికారులు, ఎన్‌సిసి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ కాలేజీలో 20, 21 తేదీల్లో 'జాతీయ సదస్సు' : డాక్టర్ శిరీష

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** గుంటూరు వింజనంపాడు సమీపంలో ఉన్న కెకెఆర్ అండ్ కెఎస్‌ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్)కాలేజీ నందు ఈ నెల 20, 21 తేదీల్లో రెండు రోజులు పాటు జాతీయ స్థాయి సదస్సు ఆంధ్రప్రదేశ్ ఆడియాలజిస్ట్, స్పీచ్ లాంగ్వేజ్ ఫెథా లజిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగనుందని ఆ అసోసియేషన్ వ్యవస్థాపకులు, ప్రెసిడెంట్ ఎలక్ట్ ఆర్.శిరీష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ అధ్యక్షురాలు, లలితాసూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ పి.విజయ, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి, హెలెన్ కెల్లర్ చైర్మన్ (హైదరాబాద్)పి.ఉమ్మర్ ఖాన్, ఏవైజెఎన్ఐఎస్‌హెచ్‌డీ అసి స్టెంట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, కెకెఆర్ అండ్ కెఎస్‌ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ చైర్మన్ కొయ సుబ్బారావు, ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు.

## ఉపసభాపతి రఘురామకృష్ణం రాజును మర్యాదపూర్వకంగా కలిసిన 'దారపనేని'

**విశాలాంధ్ర-పామూరు :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజును గురువారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మర్యాద పూర్వకంగా కలిశారు. దారపనేని రఘురామకృష్ణం రాజు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విజయవాడలోని తన స్వగృహంలో అల్పాహార విందుకు హాజరుకావాలని ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు తప్పకుండా వస్తానని తెలిపారని దారపనేని పేర్కొన్నారు.

## మోసపోవద్దు

(మొదటిపేజీ తరువాయి)

ఎక్కడా, ఎప్పుడు లేనట్లుగా ప్రభుత్వమే మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలులు ప్రారంభించిందన్నారు. కొనుగోలు చేసిన పొగాకును విదేశాలకు ఎగుమతి చేయాలంటే నాణ్యతను మార్క్ ఫెడ్ నిబంధనలను రైతులు తప్పనిసరిగా పాటించాలన్నారు. పొగాకు రైతులకు సుమారుగా రూ.500 కోట్లు నగదు రానున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. పొగాకు రైతులు ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని మంత్రి అచ్చంనాయుడు స్పష్టం చేశారు. రైతులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తుందన్నారు.

– రైతుల కళ్ళల్లో కన్నీరు చూడరాదనే ఉద్దేశంతో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ తెలిపారు. 20 మిలియన్ కేజీల బ్లాక్ బర్లీ పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఇందుకొరకు నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించాలని ఆయన సూచించారు. అధికారులంతా రైతులకు సేవ చేయాలనే దృక్పథంతో విధులు నిర్వహించాలన్నారు. రానున్న సంవత్సరంలో ఇలాంటి తప్పులు చేయకుండా రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని సూచనలు చేశారు.

– రైతులకు మేలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మార్క్ ఫెడ్ ఎండి మంజీర్ జిలాని సమూన్ చెప్పారు. రైతులు ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. కొనుగోలు కేంద్రానికి తెచ్చే పొగాకు 20 శాతానికి మించి తేమ ఉండరాదని స్పష్టం చేశారు. కొనుగోలులంతా ఆన్ లైన్‌లోనే జరుగుతుందన్నారు. పేర్లు నమోదు చేసుకున్న రైతులకు నిర్ణయించిన తేదీలలోనే విక్రయించాలని, కేటాయించిన పరిమాణాన్ని మాత్రమే తీసుకువెళ్లాలన్నారు. అవగాహనతో

సమస్యలన్నీ తొలగిపోతాయని స్పష్టం చేశారు.

– రైతులు అప్పుల ఊబిలో చిక్కుకోకుండా ఆదుకోవటానికే ప్రభుత్వం ముందుకు వచ్చి బ్లాక్ బర్లీ పొగాకును కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. దేశ చరిత్రలో రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. పొగాకు అమ్మకాలలో ఇబ్బందులు తొలగించడానికే రెండు గ్రేడ్ లుగా విభజించిందన్నారు. ప్రతి రైతు పండించిన పొగాకు ఉత్పత్తిని గ్రామస్థాయి వ్యవసాయ అధికారులు సీఎం యాప్‌లో నమోదు చేస్తారు. ఆన్ లైన్‌లో నమోదు చేసుకున్న రైతులు గోదాము దగ్గరకు పొగాకును ఎప్పుడు తీసుకుని రావాలి, ఎంత ఉత్పత్తి తీసుకురావాలి, ఏ సమయంలో రావాలో రైతు ఫోన్ నెంబర్‌కు మెసేజ్ వస్తుందన్నారు. మెసేజ్ వచ్చినప్పుడు మాత్రమే రైతులు పంటను తెచ్చుకోవాలన్నారు. సమాచారం లేకుండా గోదాముల వద్దకు పొగాకు పంటను తీసుకువెళ్లరాదన్నారు. అనుమతి లేకుండా హెచ్‌డిఎం బ్లాక్ బర్లీ పొగాకును రైతులు సాగు చేయరాదన్నారు. కంపెనీల నోటి మాటలు నమ్మి మోసపోవద్దు, లిఖితపూర్వక ఒప్పందాలు ఉంటేనే పొగాకు పంటను సాగు చేయాలన్నారు.

– రైతుల పరిరక్షణ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకుందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చెప్పారు. చివరి రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పుడు కొనుగోలు సాధ్యం కాదని రైతులు అపోహ పడ్డారని, అసాధ్యాన్ని హస్త ప్రభుత్వం సుసాధ్యం చేసిందన్నారు. విదేశీ మరకద్రవ్యం అధికంగా వచ్చే బ్లాక్ బర్లీ పొగాకు పంటను ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. పొగాకు పంట అత్యధికంగా పర్చూరు నియోజకవర్గంలోని రైతులు సాగు చేశారని, వారికి ప్రభుత్వం కొండంత అండగా నిలిచిందన్నారు. తదుపరి ఏ పంట వేసుకోవాలో ప్రభుత్వం నిర్ణయం మేరకు పంటలు సాగు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రణాళికతో ముందుకు సాగాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, వేర్ హౌసింగ్ డైరెక్టర్ సురేష్ కుమార్, లేట్ క్యాప్ చైర్మన్ ఎరిక్షన్ బాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, మార్క్ ఫెడ్ ఏడి కరుణశ్రీ, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్ బాబు, జిల్లా సహకార శాఖ అధికారి శ్యాంసన్, బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లా అధికారులు తదితర శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలు తొలగించిన ప్రాంతాల్లో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి

**సీపీఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్**

**విశాలాంధ్ర-పామూరు రూరల్ :** పట్టణంలో చేపట్టిన ఆక్రమణలు తొలగించిన ప్రాంతాల్లో కాలువలలో పూడికతీత పనులు చేపట్టి రోడ్ల విస్తరణ పనులు ప్రారంభించాలని సీపీఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ అన్నారు. గురువారం స్థానిక గుజ్జుల ఎలమందరెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని కనిగిరి, సిఎస్ పురం, కందుకూర్, నెల్లూరు రోడ్లలో కాలువలపై ఉన్న ఆక్రమణలు తొలగించి శుభ్రం చేయకపోవడం వలన ఏర్పడిన దుమ్ము, దూళితో ప్రజలు ఇబ్బందులును ఎదుర్కొంటున్నారని అన్నారు. త్వరితగతిన రోడ్లు విస్తరణ పనులు చేపట్టాలన్నారు. ఆక్రమణల తొలగింపులు లో వీధిలో పడిన తోపుడు బండ్లు, చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ మార్గం చూపించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## కంచర్ల రామయ్య మృతి

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పనిచేసి జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడారు. ఆయన మృతి పట్ల ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అలుగుల సురేష్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్‌వి రమణ, దాసరి కనకయ్య ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించారు. జర్నలిస్టుగా పనిచేసి అనంతరం ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేసిన రామయ్య ఎంతో మంది జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీతో పాటు మరికొంతమందికి ఉచితంగా కూడా విద్యను అందించారు. పేద బడుగు, బలహీన వర్గాల్లో బాగా చదువుకున్న పిల్లలను ప్రోత్సహిస్తూ తన కాలేజీలో తక్కువ ఫీజులతో విద్యనందించారు. ఆ స్థాయిలో చదువుకున్న వేలాది మంది విద్యార్థులు ఇతర దేశాలతో పాటు అనేక రాష్ట్రాల్లో ప్రముఖ కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగులుగా స్థిరపడినవారు ఉన్నారు. వందలాది మంది ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా సాధించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కంచర్ల రామయ్య అంటే తెలియనివారు లేరు. ఆయన అకాలంగా మరణించడం అందరిని శోకసముద్రంలో ముంచింది. నేడు తెలుగుదేశం పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిథులు కందుకూరు తరలిరానున్నారు.

**ADDANKI MUNICIPALITY**

**E-Procurement Tender Notice**

| S. No. | Tender Notice No | Name of the Work | Estimate Amount (Rs.in Lakhs) |
|---|---|---|---|
| 1 | 51/NIT/2025-26 to 56/NIT/2025-26 | Addanki Municipality Laying of CC Road, Drilling of Bore well, Water Supply and Avenue Plantation Works | 33.97 |

Download Start Date & Time : 19/06/2025 5.00 PM
Download End Date & Time : 03/07/2025 5.00 PM
Receipts of Bids end Date & Time : 04/07/2025 4.00 PM
PQ Stage Opening Date & Time : 04/07/2025 4.01 PM

For further details visit **"www.eprocurement.gov.in"**
**Contact Phone No: 7331143660**

**Commissioner,**
**Addanki Municipality**

# సీపీఐ జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరణ

**విశాలాంధ్ర-సి ఎస్ పురం :** భారత కమ్యూనిష్టు పార్టీ దర్శిలో జూన్ 21 22.23. ప్రకాశం జిల్లా 17వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని మండల కేంద్రమైన సిఎస్పురంలోని పాముల కాలనీలో సీపీఐ శాఖ సమావేశం సందర్భంగా కరపత్రాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి యస్ కే వై పెద మస్తాను హాజరై వట్లాడుతూ భారత కమ్యూనిష్టు పార్టీ సీపీఐ భారతదేశంలో పేద బడుగు బలహీన వర్గాల సామాన్య ప్రజలు మరియు కార్మి కుల కొరకు స్థాపించిన పార్టీ అని అన్నారు. ఎంతో మంది మహానుభావులు పేదవాడికి భూమి భుక్తి కొరకు అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. మండలంలో పేద ప్రజలు ఎంతో కాలం నుండి ఆనేక మంది ఇల్లు లేక ఒక ఇంట్లో రెండు మూడు కుటుంబాలు నివాసం ఉంటూ అవస్థలు పడుతున్నారని కొంతమందికి స్థలాలు ఉన్న పట్టాలు ఇవ్వలేదని చాల మంది నిరుపేదలకు స్థలాలు లేవని చాల మంది పట్టణాల్లో అద్దె చెల్లించలే అనేక ఇబ్బందలు పడుతున్నారని కుటామి ప్రభుత్వం అధికారులకు రాగానే పట్టణాలలో 2. సెట్లు గ్రామాల్లో 3. సెంట్లు ఇస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల హామిల్లో చెప్పరని ఆధికారంలోనికి వచ్చి సవత్సర కాలం ఆయిన అప్పుడు అప్పుడు హడావుడి తప్ప స్థలాలు ఇవ్వలేదని ప్రభుత్యం ఇళ్ల స్థలాలు ఎప్పుడు ఇస్తారని ప్రజలు ఎదురు చూస్తున్నారని ప్రభుత్యం ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని ఇళ్ళ స్థలా లు పట్టాలు పంపిణి చేయాలని ప్రభుత్యాన్ని కొరారు జూన్ 21,22,23న దర్శిలో జిల్లా పార్టీ 17వ మహసభలను ప్రజలు రైతులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సహయ కార్యదర్శులు గువ్వల నరసింహులు ఎస్ కే వై మౌలాలి ఎన్ నారయణ ఎన్ రాములు వెంకటస్వామి గణేషు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీతో కదిరి భేటీ

**విశాలాంధ్ర - కనిగిరి :** కనిగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం నియోజకవర్గ వైయస్సార్‌సిపి పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డిని బుధవారం తాడేపల్లిలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లాలోని తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించడం జరిగినట్లు తెలిపారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**విశాలాంధ్ర-సిఎస్‌పురం :** కోవిలంపాడు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన దివంగత హిందీ ఉపాధ్యాయులు ఆర్.ఖాజావలి జ్ఞాపకార్థం కుటుంబసభ్యులు టిడిపి యువనేత ఆర్.కె.వలి అధ్వర్యంలో విద్యార్థులకు నోటుపుస్తకాలు పెన్నులు స్టడీమెటీరియల్ అందజేశారు కార్యక్రమంలో ఆర్.కె.వలి కుటుంబసభ్యులు, ఉపసర్పంచ్ టి.బాబురావు, ఆర్‌యంపి వైద్యులు డోలాశేషు, పియంసి చైర్మన్ సిహెచ్ చినకాశయ్య, డోలా తిరపతయ్య, షాలిమ్, డి.నారాయణ, మహబూబ్ బాషా, దాసు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో అంధకారం

**విశాలాంధ్ర-కొనకనమిట్ల :** మండలంలోని ఎదుర్రాళ్లపాడు కొత్త ఎస్సీ కాలనీలో విద్యుత్ దీపాలు వెలుగులు నోచుకోక వారం రోజులు పైబడి నుంచి అంధకారంలో ఆవాసాలు ఉంటూ గడుపుతున్నారు. కాలనీలోని పాత విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేశారు. అయితే ఆ స్తంభాలకు వీధి దీపాలు ఏర్పాటు చేయకపోవడంతో ఆ స్తంభాలు అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. వీధిలైట్లు ఏర్పాటు చేయడం పోవడంతో రాత్రి సమయాల్లో ఇళ్లలో నుండి బయటికి రావాలన్న కండ్లు తడుముకోవాల్సిన దుస్థితి తప్పడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. 60 గృహాలకు పైగా ఈ కాలనీలో ఆవాసాలు ఉంటున్నారు. ఇళ్ళ సమీపంలో మూసి వాగు సమీపంలో పిచ్చి మొక్కలు దట్టంగా పెరిగి అడవిని తలపిస్తున్నాయి. ఒకపక్క విషపురుగులు మరోపక్క వీధి కుక్కలతో కాలనీవాసులు బీ తిల్లుతూ బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అభ్యర్థిస్తున్నారు.

## దర్శిలో సీపీఐ జిల్లా మహాసభలు

**విశాలాంధ్ర-పామూరు :** ఈ నెల 21 22 23 తేదీలలో దర్శి పట్టణంలో జరుగు ప్రకాశం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక గుజ్జుల ఎల్లమందరెడ్డి భవన్‌లో జిల్లా మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోతల ప్రభాకర్ మాట్లాడుతూ వెనుక పడ్డ ప్రకాశం జిల్లా కు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి పరసాలన్నారు. కనిగిరి నిమ్జ్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ప్రత్యక్షంగా పరోక్షముగా ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలను కల్పించాలన్నారు. పశ్చిమ ప్రాంతం సాగుకు, త్రాగుకు నీరు లేక నిత్యం కరువుతో పండించిన గిట్టుబాటు ధరలు లేక రైతులు అప్పుల ఊబిలో చిక్కుకొని వ్యవసాయం వదులుకొని కూలిపనులకు దూరప్రాంతాలకు వలసలుపోతున్నారు. ఎన్నో సంవత్సరాల నుండి పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ ఎన్నికల వాగ్దానంగా మిగిలిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం పనులు మొదలు పెట్టి పూర్తి చేసి నీరు ఇస్తామన్ననారు. కార్యక్రమంలో వజ్రాల సుబ్బారావు, సహాయక కార్యదర్శి సూరిబాబు, ప్రసాద్, మహేష్, సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్, టైపిస్టు నియామకం

**విశాలాంధ్ర-ముండ్లమూరు :** ముండ్లమూరు మండలం తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా వై.రాధాకృష్ణమూర్తి నూతనంగా నియమితులైనారు. ఈయన ఒంగోలు కలెక్టర్ వారి కార్యాలయంలో పనిచేస్తూ బదిలీపై ముండ్లమూరుకు విచ్చేశారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో టైపిస్టుగా డి.సన్నీ నూతనంగా నియమితులైనారు. యద్దనపూడి లో పనిచేస్తూ ముళ్ళమూరుకు విచ్చేశారు.

## శ్మశానంలో పారిశుధ్య చర్యలు

**విశాలాంధ్ర-పామూరు రూరల్ :** పట్టణంలోని కందుకూరు రోడ్డులో గల హిందూ శ్మశాన వాటికలో జంగిల్ క్లియరెన్స్ గురువారం చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి జి అరవింద రెడ్డి ఆదేశాల మేరకు శ్మశానంలో ఏపుగా పెరిగి ఉన్న చిల్లపొదలను తొలగించినట్లు జూనియర్ అసిస్టెంట్ గరికపాటి వెంకట్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ కృష్ణవేణి ,ఓగ్గరి ఏడుకొండలు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎస్సీ-2 బాలుర హాస్టల్

**విశాలాంధ్ర - కనిగిరి :** స్థానిక గార్లపేట రోడ్డులోని రెండవ ఎస్సీ బాలుర హాస్టల్‌ను అత్యంత ఆధునికంగా సుందరీ కరణగా తీర్చిదిద్దడం జరిగింది. 1 నుంచి 10వ తరగతి వరకు చదువుకునే విద్యార్థులు ఈ హాస్టల్లో చేరవచ్చు అన్నారు. నియోజకవర్గంలోని ఎస్సీ విద్యార్థులను వారి తల్లిదండ్రులు ఈ హాస్టల్లో చేర్పించి వారు ఉన్నత చదువులు చదివే లాగా చూడాలని హాస్టల్ నిర్వహకులు తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన ఉండాలి

**- ఎస్సై జి.కోటయ్య**

**విశాలాంధ్ర-పిసీపల్లి :** సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై జి.కోటయ్య అన్నారు. గురువారం మండలంలోని మండల విద్యా శాఖ కేంద్రంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు జరిగిన ప్రత్యేక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో జరుగుతున్న నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు ఖాతా వివరాలు అడిగితే చెప్పకూడదని అన్నారు. దీంతోపాటు ఆన్లైన్ లింకులను ఓపెన్ చేయొద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు సంజీవి శ్రీనివాసులు మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయేతర సిబ్బంది ఉన్నారు.

## కొనకనమిట్లలో డీప్ బోర్‌కు మరమ్మతులు

**విశాలాంధ్ర-కొనకనమిట్ల :** మండల కేంద్రమైన కొనకనమిట్లలోని స్టేషన్ పల్లిలో ఏర్పాటు చేసిన ఓవర్ హెడ్ ట్యాంక్ కు నీటి సరఫరా చేసే డీప్ బోరు ఇటీవల మరమ్మతులకు గురైంది. గ్రామంలో నీటి సరఫరా నిలిచిపోవడంతో, స్పందించిన పంచాయితీ కార్యదర్శి మేడవరం శ్రీనివాసరావు సర్పంచి సిగినం లక్ష్మీల ఆధ్వర్యంలో గురువారం డీప్ బోరుకు మరమ్మతులు చేయించారు. ఓవర్ హెడ్ ట్యాంక్‌ను శుభ్రపరిచి బ్లీచింగ్ చేయించారు. ఈ పనులను ఆర్డబ్ల్యూసీ ఏ.ఈజ్యోతి సృజన పర్యవేక్షించారు. గ్రామంలో నీటి సరఫరా చేసే పైపులైన్లు మరమ్మతులకు గురయినచోట రిపేర్లు చేసి నీటి సరఫరా చేయించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు.

# బదిలీ టీచర్ల జీతాలు ఆలస్యం చేయొద్దు

**- ఏపీటీఎఫ్**

**విశాలాంధ్ర-సిఎస్ పురం :** బదిలీ పొందిన ఉపాధ్యాయుల జీతాలు ఆలస్యం కాకుండా నూతన కేడర్ స్ట్రెంగ్త్ వివరాలు వెంటనే అప్డేట్ చేసి జీతాలు చెల్లించాలని ఏపీటీఎఫ్ సియస్ పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు, జెఎస్.ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ కోరారు. గురువారం సియస్‌పురం మెయిన్ స్కూల్‌లో ఏపీటీఎఫ్ సమావేశం తోట శ్రీనివాసులు అధ్యక్షతన జరిగినది. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల కౌన్సిలింగ్‌లో న్యాయం కోసం పోరాడిన సంఘం ఏపీటీఎఫ్ అని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 9 రకాల పాఠశాలల విధానాన్ని ఉపసంహరించుకోవాలని, నూతన పిఆర్‌సీని వెంటనే నియమించి, 30శాతం మధ్యంతర భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు తోట శ్రీనివాసులు మాట్లాడుతూ పాఠశాలల్లో తెలుగు మీడియం కొనసాగించాలని కోరారు. ప్రధాన కార్యదర్శి జె ఎస్ ఆనంద్ బాబు మాట్లాడుతూ సి పి ఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ వారికి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని వర్తింప చేయాలని, హైస్కూల్స్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాలలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఖాళీగా ఉన్న 813 ఎస్‌జిటి పోస్టుల భర్తీకి ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలు ప్రకటించాలని, ఉపాధ్యాయులకు రావలసిన అరియర్స్ చెల్లించాలని, పెన్షనర్‌లకు సంబంధించిన గ్రాట్యుటీ, లీవ్ ఎన్కాష్మెంట్, జిఐఎస్ బిల్లులు వెంటనే చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు యస్ యం షరీఫ్, మండల ఏపీటీఎఫ్ నాయకులు బత్తుల రవీంద్ర, కె.రామ సుబ్బారావు, డి సుబ్బరాయుడు, ఏ.సాయి కుమార్, డి పున్నమ్మ, సిహెచ్ సునీతా దేవి, హమ్మద్, కె.చెన్నయ్య, ఎలికా శ్రీనివాసులు, యస్ వహీద్, జివి సురేష్, బి శ్రీనివాసులు, సిహెచ్ చంద్ర శేఖర్, యం రామయ్య, యన్ గాంధీ, పెంచల నరసయ్య, మధు బాబు, దండే శ్రీనివాసులు, జె మస్తాన్ వలి, పాల్గొన్నారు.

## గిరిజన సర్పంచ్‌పై వివక్ష బాధాకరం

**విశాలాంధ్ర-నాగులుప్పలపాడు :** మండలంలోని మేజెరు పంచాయతీ అయిన ఉప్పుగుండూరు గ్రామ సర్పంచ్ ఎస్ టి కులానికి చెందిన గిరిజన సర్పంచ్ అయిన దేవరకొండ జయమ్మ అయిన నాపై వివక్షత చూపడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేసారు. గురువారం పంచాయతీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మొదటినుండి నాపై వివక్షత చూపుతున్నారన్నారు. ఈపంచాయతీకి వచ్చిన కార్యదర్శులు ఎవరు తనకు ఎటువంటి గౌరవం ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు దాంతోపాటుగా తనపై అసత్య ఆరోపణలకు గురిచేస్తున్నారన్నారు. పంచాయతీకి సంబందించిన వివరాలు ఇంటిపన్నులు, ఇతర ప్రభుత్వం నుండి నిదులు అడిగిన ఏమి చెప్పడం లేదన్నారు. దేనికి ఎంత ఖర్చుచేసింది వివరాలు ఏమి తెలియకుండా అవినీతికి తెరలేపుతున్నారన్నారు. ఈనేపథ్యంలో తనకు చెక్కుపవరు పోవడానికి కారకులైనారన్నారు. తిరిగి నేను కోర్టును ఆశ్రయించి అవినీతితో తనకు ఎటువంటి సంబంధంలేదని తిరిగి చెక్కుపవరు పొందడం జరిగిందన్నారు. దానిని అమలుచేయడానికి సహకరించలేదని తెలిపారు. ప్రస్తుతం బదిలీపై వెళ్ళిన కార్యదర్శి కిరణ్ కుమార్ మార్చి నెలలోనే వసూలైన ఇంటిపన్నుల సంబంధించి నగదుకు ఎటువంటి వివరాలు తెలప లేదన్నారు. బిల్లుకలెక్టర్ల ద్వారా ఫిబ్రవరి మార్చినెలలో సుమారు 5 లక్షల వరకు వసూలైనట్లు సమాచారం ఆ నిదులు కూడ ట్రెజరీకి జమచేసారా లేదా అని అనుమానం కలుగుతుందన్నారు. పంచా యతీలో నిధులు ఉన్నప్పటికి పారిశుద్య కార్మికులకు మూడునెలలు నుండి జీతాలు పెట్టకపోవడం పట్ల మరింత అనుమానాలకు తావిస్తుందని ఆరోపించారు. జీతాలు పెట్టక పోగా నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. అదేవిధంగా తానుగతంలో చేసిన పనులకు సంబంధించి రావాల్సిన బిల్లులకు సంబంధించి తీర్మానం పెట్టకుండా అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కై తనను ఇబ్బందులకు గురి చేసాడని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైన ఉన్నతాదికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి నిధులు దుర్వినియోగం చేసారా లేదా నిగ్గు తేల్చి నాకు తగున్యాయం చేయాలని కోరారు.

## బ్రాడీపేటలో సమస్యలను పరిష్కరించండి

**విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ :** గుంటూరు బ్రాడీపేటలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జనసేన పార్టీ నగర కార్యదర్శి కొత్తకోటి ప్రసాదు, 32వ వార్డు కూటమి నాయకులు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరు 32వ డివిజన్ వార్డు బాడ్రీపేటలోని షిర్డీ సాయి అంధుల పాఠశాల, ఓంకార క్షేత్రం దగ్గర చిన్నపాటి వర్షానికి మోకాలు లోతు వర్షం నీరు చేరి ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారని, అనారోగ్యం పాలవుతున్నారని చెప్పారు. గత మూడు నెలలుగా శానిటరీ సిబ్బంది తగ్గటం వల్ల కాలువలు శుభ్రపరచటానికి ఎక్కువ సమయం పడుతుందని చెప్పారు. అదేవిధంగా వీధి లైట్ల సమస్యలు కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళారు.

## వడ్డెర్ల సంక్షేమ సారథి సీఎం చంద్రబాబు : మల్లె ఈశ్వరరావు

**విశాలాంధ్ర-గుంటూరువైద్యం :** వడ్డెర్ల పక్షపాతి.. సంక్షేమ సారథి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వరరావు అన్నారు. ఈ మేరకు గురువారం హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న ఏపీ వడ్డెర కార్పొరేషన్ కార్యాలయం నందు మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మల్లె ఈశ్వరరావు మాట్లాడుతూ ఏపీ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్‌గా నాకు అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కు, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్‌కు, నా జాతి వడ్డెర్లకు ధన్యవాదాలు తెలియజేస్తు న్నట్టు తెలిపారు. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మంగళగిరిలో నిర్వహించిన 'జయహో బీసీ సదస్సు'లో వడ్డెర కుల వృత్తి అయిన క్వారీ భూముల్లో సొసైటీలకు సముచిత స్థానం కల్పిస్తానన్న హామీ మేరకు ప్రభుత్వ ఏర్పడిన సంవత్సర కాలంలోనే బీసీలకు ఇచ్చిన హామీ లను నెరవేర్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమ న్నారు. గత వైసీపీ ప్రభుత్వం కులవృత్తుల్లో వడ్డెరలను అనేక ఇబ్బందులకు గురి చేసిందని విమర్శించారు. ఏ కష్టం వచ్చినా నా వంతుగా నేను శ్రమించి కూటమి ప్రభుత్వా నికి అండగా ఉంటానని, చంద్రబాబు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా శిరసా వహిస్తానన్నారు. టీడీపీ పశ్చిమ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు చంద్ర గిరి బాబు, 29వ డివిజన్ ఉపాధ్యక్షులు రాంప్రసాద్, రామ్‌లక్ష్మణ్, వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## టీబీ ముక్తభారత్ అభియాన్ ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్ సర్వే

**విశాలాంధ్ర-తెనాలి :** తెనాలి మండల గ్రామం అంగల కుదురులో క్షయ వ్యాధిపై అవగాహన కల్పించి, సర్వే చేసి, స్క్రీనింగ్ చేయడం జరిగిందని తెనాలి టీబీ యూనిట్ సూపర్వైజర్ డాక్టర్ పల్లికొండ రవికుమార్ తెలిపారు. 2030 నాటికి క్షయవ్యాధి లేని భారతదేశంగా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్ని స్తుందని అందులో భాగంగానే ప్రజలకు క్షయ వ్యాధిపై అవగా హన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రెండు వారాలు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గిపో వడం, ఆకలి లేకపోవడం, అలసట, కళ్ళెలో రక్తం పడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే తెనాలి గవర్న మెంటు ఆసుపత్రిలో పరీక్ష చేయించుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో తెనాలి టిబి హెచ్‌వి వాకా దిలీప్‌కుమార్, అంగల కుదురు 2 ఎమ్ ఎల్ హెచ్ పి సౌజన్య, ఆశాకార్యకర్తలు సమాధానం అమూల్య, వైద్య సిబ్బంది, 104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వాలి

**విశాలాంధ్ర-నాగులుప్పలపాడు :** మండలంలోని మేజరు పంచాయతీ అయిన ఉప్పుగుండూరు గ్రామపంచాయతీ కార్మికులు జీతాలు చెల్లించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం పంచాయతీ కార్యాలయం ముందు దర్నా కార్యక్రమం నిర్వహించారు . ఈ ధర్నాకు సిపియం మద్దతు తెలిపారు. సిపియం మండలకార్యదర్శి టి శ్రీకాంత్ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు ఒక్కరోజు పనికి రాకపోతే గ్రామం అంతా మురికీ కూపాలుగా మారతాయని అటువంటి కార్మికులకు గత మూడు నెలలనుండి జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం సరైన పద్ధతికాదన్నారు. కార్మికులు పలుమార్లు తమజీతాలు ఇవ్వాలని అడుగుతున్న రెండురోజుల్లో ఇస్తామని కాలం వెల్లదీస్తున్నారు తప్పా వారి జీతాలు చెల్లించక పోవడంతో గతమూడు రోజులనుండి సమ్మెబాట పట్టారు అయినప్పటికి ఎటువంటి చలనం లేకపోవడంతో గత్యంతరం లేనిపరిస్థితుల్లో పంచాయతీ కార్యాలయం ముందు బైటాయించారన్నారు. కార్మికులకు మద్దతుగా సర్పంచ్ దేవరకొండ జయమ్మ పాల్గొని పంచాయతీలో నిదులు ఉన్న కార్మికులకు జీతాలు పెట్టకుండా తనపై ఆరోపణలు చేయడం సరైన పద్దతి కాదన్నారు వెంటనే వారి జీతాలు ఇవ్వాలన్నారు దాంతో నూతనంగా విదుల్లో చేరిన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్ కార్మికుల వద్దకు వచ్చి మీజీతాలు బిల్లులు జూన్ 5 వ తేదిన పెట్టినట్లు పైలు చూపించి పరిశీలించి సోమవారం నాడు మీ జీతాలు చెల్లిస్తామని తెలిపారు.

## ఘనంగా వీవీఐటీ స్నాతకోత్సవం

**విశాలాంధ్ర-పెదకాకాని :** వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళా శాల స్నాతకోత్సవ వేడుక లను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ స్నాత కోత్సవ వేడుకలలో క్లాస్ ఆఫ్ 2025కు ఉత్తమ ప్రతిభ కనబరచిన 11 మంది విద్యార్థులకు బం గారు పతకం, ప్రశంసా పత్రాలతోపాటు 1195 మంది పట్టభద్రులకు డిగ్రీలు ప్రధానం చేసారు. ఈ వేడుకలో భారతీయ సంస్కృతిని ప్రతిభింబించేలా విద్యార్థులు సాంస్కృతిక వేషధారణలో ఆకట్టుకు న్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి, వీవీఐటీ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, వీవీఐటీయూ వైస్ చాన్స్‌లర్ కొడాలి రాం బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా 2021-2025 విద్యా సంవత్సరానికి గాను అత్యుత్తమ ప్రతిభ కనబరచి కళాశాల టాపర్‌గా నిలచిన విద్యార్థిని పరుచూరి బిందు రేణుకకు వాసిరెడ్డి వెంకటాద్రి బంగారు పతకాన్ని అందచేసారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కె.మధుమూర్తి మాట్లా డుతూ ప్రతిఒక్క విద్యార్థి డిగ్రీ పట్టా వెనుక ఎంతో మంది విద్యార్థుల తల్లి దండ్రుల త్యాగాలు ఉంటా యన్నారు. డిగ్రీ అంటే కేవలం పట్టా మాత్రమే కాదు జ్ఞానాన్ని సంపాదించ టమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐటీ, హెల్త్‌కేర్, ఆక్వా రంగాలలో అనేక అవకాశాలను కల్పిస్తుందని స్టార్టప్ కంపెనీలను స్థాపించి ఉద్యోగ నియమకాలను అందించే స్థాయికి విద్యార్థులు ఎదగాలని సూచించారు. విజన్ 2047లో యువత ముఖ్య భూమికను వారివారి రంగాలలో రాణించి రాష్ట్ర, దేశ ప్రగతికి తోడ్పడాలని అన్నారు. నిజమైన అకడమిక్ జర్నీ నేటి నుంచి మొదలైనదని ప్రొఫెషనల్‌గా, పర్సనల్‌గా తమని తాము మలుచుకోవాలని సూచించారు. వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లా డుతూ విద్యార్థులు భవిష్యత్ ప్రపంచంలోనికి అడిగిడుతున్నారని, ఎదురయ్యే సవాళ్ళను అదిగమించి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఉత్తమ పౌరులుగా ఎదిగి సమాజానికి తమవంతు సహాయం అందించాలని, తల్లిదండ్రులకు, మాతృభూమికి మంచి చేయాలని సూచించారు. కొడాలి రాంబాబు మాట్లాడుతూ 2007 లో ప్రారంభమైన వీవీఐటీ కళాశాల అనతికాలంలోనే అనేక విజయాలను సొంతం చేసుకొని 2025లో విశ్వవిద్యాల యంగా ఎదిగిందని తెలిపారు. వీవీఐటీ విశ్వవిద్యాలయం విద్యార్థులకు సంపూర్ణ విద్యను, క్రమశిక్షణను అందిస్తున్నదని, పరిపూర్ణవంత మైన పౌరులుగా తీర్చిదిద్దుతు ందని చెప్పారు. అనంతరం డాక్టర్ వై.మల్లిఖార్జునరెడ్డి కళాశాల వార్షిక ప్రణాళికను భవిష్యత్తు కార్యా చరణను ఈ వేడుకలో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వీవీఐటీ వైస్ చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్, సెక్రటరి ఎస్.బదరి ప్రసాద్, జాయింట్ సెక్రటరి మామిళ్ళపల్లి శ్రీకృష్ణ, డీన్ ఆఫ్ అకడమిక్ డాక్టర్ కె.గిరిబాబు పాల్గొన్నారు.

## 'మీ కోసం' బీమాను తీసుకువచ్చిన బజాజ్ అలియంజ్

**విశాలాంధ్ర-గుంటూరు:** భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థలలో ఒకటైన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఆంధ్రప్రదేశ్ నివాసుల నిర్దిష్ట ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి శ్రద్ధతో రూపొందించబడిన 'మీ కోసం' అనే ఒక సరికొత్త హెల్త్ ఇన్సూరెన్స్ ప్రోడక్ట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్టు బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ప్రతినిధి డాక్టర్ తపన్ సింఘేల్ తెలిపారు. 'మీ కోసం' అనేది కేవలం ఒక హెల్త్ ప్లాన్ మాత్రమే కాదని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ప్రత్యేక వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొం దించబడిన కవరేజ్‌తో నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను రాష్ట్ర ప్రజలకు అందుబాటులో తీసుకురావడానికి చూపే నిబద్ధత అన్నారు. ప్రాంతాల వారీగా ఆరోగ్య సంరక్షణ సవాళ్లు, ఖర్చులు మరియు అందుబాటులో ఉండే చికిత్స మారుతుంటాయి అని అర్థం చేసుకున్న బజాజ్ అలి యంజ్, అందరికీ ఒకే రకమైన పరిష్కారం అందించడా నికి బదులుగా వ్యక్తిగతీకరించిన కవరేజ్ అందించడానికి 'మీ కోసం' ను రూపొందించిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ఆసుపత్రి మౌలిక సదుపాయాలు మరియు ధరలను దృష్టిలోఉంచుకుని రాష్ట్రంలో నివసించే ప్రజలు తమకు అవసరమైన రక్షణను పొందే విధంగా ఈ ప్లాన్ ప్రత్యేకంగా వారికోసం రూపొందించబడిందని చెప్పారు. తక్కువ ధరలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా రూపొందించబడిన 'మీ కోసం' ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం ప్రత్యేకంగా కస్టమైజ్ చేయబడిన ప్రీమియంలతో విస్తృతమైన కవరేజ్ అందిస్తుంది. పాలసీ వ్యక్తిగత మరియు ఫ్లోటర్ వేరియంట్లలో అందుబాటులో ఉందని, ఈ కారణంగా ఇది వ్యక్తులకు మరియు కుటుంబాలకు ఒక అనుకూలమైన పరిష్కారంగా నిలుస్తుందన్నారు. రూ.5 లక్షల నుండి రూ.20 లక్షల వరకు ఉండే ఫ్లెక్సి బుల్ ఇన్సూరెన్స్ మొత్తం ఎంపికలతో, యువ ప్రొఫెష నల్స్ నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ వారి ప్రత్యేక హెల్త్‌కేర్ అవసరాలకు తగిన కవరేజ్ ఎంపికను 'మీ కోసం' అందిస్తుందని తెలిపారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పొన్నూరు : వచ్చే నెల 5న జరగబోవు జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేసే విధంగా పోలీసులు, అధికారులు చొరవ చూపాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.రుక్మిణి కోరారు. గురువారం స్థానిక కోర్టు ఆవర ణంలో పోలీసు అధికారులతో సమీక్ష సమావేశంలో మాట్లాడారు. పోలీసులు, అధికారులు కక్షిదారులకు ముద్దాయిలకు రాజీ వలన కలిగే ప్రయోజ నాలు, లాభాలపై అవగాహన కలిగించాలన్నారు. రాజీ మార్గం ద్వారా పరిష్కరించు టకు తమ సహకారం అందిం చాలని కోరారు. సమావేశంలో పొన్నూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షేక్ బాజీసాహెబ్, సీనియర్ న్యాయవాది పొందు గల జయరాజు, న్యాయవాదుల గుమస్తాల సంఘం ప్రెసిడెంట్ హేమంత్ కుమార్, పులిపాక రామారావు, రేపల్లె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## యోగాంధ్రను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - అద్దంకి : ఈనెల 21న జరగనున్న అంతర్జాతీయ యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ రవీంద్ర సచివాలయ ఉద్యోగులకు పిలుపునిచ్చారు.గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో యోగాంధ్ర ఏర్పాట్ల గురించి సచివాలయ ఉద్యోగులు మెప్మా ఆర్పిలతో సమావేశం నిర్వహించారు.కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్రను ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ఉద్యోగులందరూ సమన్వయంతో పనిచేసి యోగాంధ్రను విజయవంతం చేయాలన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీదేవి,మెప్మా సిట శ్రీలత,టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## కంటి శస్త్రచికిత్సకు 152మంది ఎంపిక

విశాలాంధ్ర - సంతమాగులూరు : జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆస్పత్రి పెదకాకాని వారి సౌజన్యంతో కంటి సమస్యలతో బాధపడుతున్న రోగులకు ఉచితంగా శస్త్రచికిత్సలు చేస్తున్నట్లు ఆప్తమాలజిస్టు యల్లారెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు గురువారం సంత మాగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 152 మందిని శస్త్ర చికిత్స నిమిత్తం ప్రత్యేక వాహనాల్లో శంకర్ ఆస్పత్రికికి ఎంపికయ్యారు.. తొలుత స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి పరీక్షలు నిర్వహించి, దృష్టి లోపం ఉన్న వారిని మాత్రమే శస్త్రచికిత్సలకు సిఫార్సు చేస్తున్నట్లు యల్లారెడ్డి తెలిపారు.అలాగే కంటి పొర సమస్యలు ఉన్న వారికి స్థాని కంగానే తొలగించి ఉచితంగా మందులు అందజేస్తామని చెప్పారు.

## కౌలు కార్డుతో రైతులకు ప్రయోజనం

విశాలాంధ్ర - అద్దంకి : కౌలు కార్డుతో రైతులకు ప్రయోజనం కలుగుతుందని మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణ తెలిపారు. గురువారం మండలంలోని కలవకూరు సింగరకొండపాలెం రైతు సేవా కేంద్రాలలో ఏవో వెంకటకృష్ణ పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వ హించారు.ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ కౌలు రైతులకు అన్నదాత సుఖీ భవ పథకం అమలు చేస్తామని పావలా వడ్డీ పంటలకు గిట్టు బాటు ధర ఇన్పుట్ సబ్సిడీ పంటల భీమా వంటి అన్ని పథకాలు కౌలు కార్డుల ద్వారా అందుతాయన్నారు. మండలంలో పొగాకు పంట ఈ సంవ త్సరం సాగు చేయరాదని సూచించారు. నల్ల బర్లి పొగాకు ఉన్న రైతులు మం డలంలో 187 మంది ఉన్నారని వారి వద్ద ప్రస్తుతం 3000 క్విం టాళ్లు నిల్వ ఉందన్నారు. నిల్వ ఉన్న పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో వ్యవసాయ సహాయకులు సాయిబాబు, మస్తాన్‌రావు పాల్గొన్నారు.

## విద్యార్థుల అధ్యయనం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని కావూరివారిపాలెం పంచాయతీ బాపట్ల వ్యవసాయ కళాశాల దత్తత గ్రామం కావడం వలన కళాశాల విద్యార్థులు గ్రామంలో రైతులను కలిశారు. వేరుశనగ పంటలలో రైతులకు అవు తున్న ఖర్చులు,దిగుబడి,ఎంత లాభము వస్తుంది, తదితర విషయాలపై అధ్యయన కార్యక్రమాన్ని నిర్వహించారు.వేరుశనగ పొలాల్ని పరిశీలించి పంటలకు వచ్చే తెగుళ్లను గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు.తెగుళ్ల నివారణకు వాడవల సిన మందుల విధానాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల వైయస్సార్ రైతు విభాగ అధ్యక్షులు కావూరి రమణారెడ్డి, ప్రొఫెసర్ అపర్ణ,విద్యార్థులు,రైతులు పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

విశాలాంధ్ర - సంతమాగులూరు : ప్రభుత్వం సరఫరా చేస్తున్న నిత్యవసర సరకుల పంపిణీలో డీలర్లు అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, అవసరమైతే 6ఏ కేసులు నమోదు చేసేందుకు వెనుకాడబోమని తహశీల్దార్ కె.రవిబాబు హెచ్చరించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం సమావేశపు మందిరంలో మండల రేషన్ డీలర్లతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ డీలర్లు ఎవరూ కూడా వాహనాల ద్వారా సర కులు పంపిణీ చేయరాదని,చౌక డిపో నుంచే లబ్ధిదారులకు అందించాలని సూచించారు. ఈ విషయంలో ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే సహించేది లేదన్నారు. అలాగే రేషన్ సరకులు పంపిణీ విషయంలో సాంకేతిక సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. తూని కలు, కొల తలకు సంబంధించిన ధర్మకాటా (ఎలక్ట్రి కల్ మిషన్లు)లో ఏమైనా లోపాలు ఉంటే మెకానిక్ ద్వారా మరమ్మతులు చేయించు కోవాలని చెప్పారు. చౌక డిపోల వద్ద స్టాక్ నిల్వలు చూపే బోర్డులు ప్రదర్శించాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి నెల చివరి వారంలో 26 నుంచి 30 వరకు వృద్ధులు, దివ్యాంగులకు వారి ఇళ్ల వద్దకు వెళ్లి రేషన్ సరకులు అందజేయాలని చెప్పారు. ఈకార్యక్రమంలో సంతమాగులూరు మండల చౌక దుకాణాల డీలర్లు సంఘం అధ్యక్షుడు జుటూరి ఆదినారాయణ పాల్గొన్నారు.

## పది రోజులలో సింగిల్ ఎల్‌పిఎమ్‌లుగా విడగొట్టాలి

ప్రభుత్వం వారి ఆదేశముల మేరకు గురువారం జె.పంగులూరు తహశీల్దార్ కార్యాలయంలో విలేజ్ సర్వే యర్స్‌కి మీటింగ్ ఏర్పాటు చేసి వీలైనంత త్వరగా జాయింట్ ఎల్.పి.ఎమ్‌లు విడగొట్టి 10 రోజుల్లో సింగిల్ ఎల్.పి. ఎమ్‌లుగా మార్చాలని ఆదేశించారు .రైతులు కూడా తమ జాయింట్ ఎల్.పి. ఎమ్‌లు అందులో వున్న రైతులు అందరు ఎవరి భూమి వారు విడగొట్టుకొని గట్లు ఏర్పాటు చేసుకొని గ్రామ సర్వేయర్లకు సహకరించ వలసినదిగా కోరారు. మండలంలోని అన్ని గ్రామాల సర్వేయర్లు రేపటి నుండి జాయింట్ ఎల్.పి.ఎంలను సింగిల్ ఎల్.పి.ఎంలుగా మార్చే పనిలో నిమగ్నం కావలసినదిగా మండల తాసిల్దార్ పోపూరి సింగా రావు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో మం డలంలోని అన్ని సచివాలయాల సర్వేయర్లు, సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండలంలోని పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలతో అనర్హులుగా కాకుండా ఉండే విధంగా సింగిల్ ఎల్.పి.ఎమ్‌లుగా విడగొట్టాలని గ్రామ సర్వేయర్లకు తాసిల్దార్ పోపూరి సింగారావు గురువారం ఆదేశాలు జారీ చేశారు.పేదల కోసం ప్రభుత్వం వారు ప్రవేశ పెట్టిన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ అను పథకాలకు అర్హులైన వారు జాయింట్ ఎల్.పి.ఎమ్ వలన వారి పేరున ఎక్కువ భూమి ఉన్నట్లు చూపిస్తుంది.కావున వారు అనర్హులుగా పరిగణించబడుతున్నారు.ఈ పరిస్థితులలో

## నాటుసారాతో జీవితాలు ఛిద్రం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నాటుసారా ప్రజల జీవితాలను ఛిద్రం చేస్తుందని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ పి.నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని రామ్‌నగర్ లో గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటుసారాను తయారు చేయడం, కలిగి ఉండటం, విక్రయించడం నేరమని తెలిపారు. నాటుసారా వలన కుటుంబాలు విచ్ఛిన్నం అవుతాయని, నాటుసారా వాడకం వలన కలిగే నష్టాలను వివరించారు. నాటుసారా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. నాటుసారా వృత్తి నుండి బయటకు వచ్చిన వారి జీవనోపాధికి ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత భారత్ సంకల్ప సభ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాలలోని రోటరీ కమ్యూనిటీ హాలులో వికసిత భారత్ సంకల్ప సభను నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియపరచాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గురించి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బందారుపల్లి హేమంత్ కుమార్, కెవెన్‌వేంకటేశ్వరరావు, భరణీరావు, కుమార్, శంకరశెట్టి నాగేశ్వరరావు, మనోహర్ రెడ్డి, మణి కుమార్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# డిఫెన్స్ క్యాంటీన్‌లలో ఉద్యోగాలు మాజీ సైనికులకు మాత్రమే కేటాయించాలి

### - తాండ్ర సాంబశివరావు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : డిఫెన్స్ క్యాంటీన్‌లలో ఉద్యోగాలు మాజీ సైనికులకు మాత్రమే కేటాయించాలని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు కల్నల్ వెటరన్ రామ్ ప్రకాష్, అసిస్టెంట్ క్వార్టర్ మాస్టర్ గార్డ్ లెఫ్టినెంట్ కల్నల్ భరద్వాజ్‌లను కోరారు.హెడ్ క్వార్టర్స్ తెలంగాణ,ఆంధ్ర సబ్ ఏరియా ద్వారా డిఫెన్స్ క్యాంటీన్‌లలో ఉద్యోగాల కోసం జూన్ 3 తేదీన విడుదల కాబడిన నోటిఫికేషన్‌లో వివిధ కేటగిరిలకు సూచించిన ఉద్యోగాలను మాజీ సైనికులకు మాత్రమే కేటాయించాలని తద్వారా నిరుద్యోగులుగా ఉన్న మాజీ సైనికులను అందుకోవటమే కాకుండా మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు కూడా మేలు జరుగుతుందన్నారు.ఈ విషయమై తాండ్ర,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరెడ్డి శివకుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్నం విశ్వేశ్వరరావులతో కలిసి సికింద్రాబాద్‌లోని హెడ్ క్వార్టర్స్ తెలంగాణ,ఆంధ్ర సబ్ ఏరియాలోని మిలటరీ ఉన్నతాధికారులు కల్నల్ వెటరన్ రామ్ ప్రకాష్,అసిస్టెంట్ క్వార్టర్ మాస్టర్ గార్డ్ లెఫ్టినెంట్ కల్నల్ భరద్వాజ్‌లను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.మాజీ సైనికుల సంక్షేమం కోసం తపనపడుతూ,మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు మేలు చేసుకొనే దిశగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనికుల తరపున ఇంత దూరం వచ్చి వినతి పత్రాన్ని అందించిన రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం యొక్క నూతన రాష్ట్ర కమిటిని అభినందించిన అధికారులు,ఖచ్చితంగా డిఫెన్స్ క్యాంటీన్‌లలో ఉద్యోగావకాశాలు అర్హత కలిగిన మాజీ సైనికులకు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ ప్రతినిధులతో పాటు సీనియర్ మాజీ సైనికులు సిరివరం సురేంద్ర, సుదర్శన్ రెడ్డిలు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన

విశాలాంధ్ర - సంతమాగులూరు : పుట్టావారిపాలెంలో గంగమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకొని గ్రామస్థులు,ఆలయ కమిటీ, యువత సహకారంతో ఏర్పాటు చేసిన పాట కచేరి, చిన్నారుల కోలాటం ప్రదర్శన అందర్నీ ఆకట్టుకున్నాయి. ఆలయం సమీపంలో స్టేజి మీద బాలికలతో కోలాటం ప్రదర్శించారు.గ్రామస్థులు,పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తిలకించారు.యువతీ యువకులు సందడి చేశారు.

## ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి

విశాలాంధ్ర - కొల్లూరు : మండలంలోని పెసర్లంక పరిధిలోని పొలాల్లో ప్రయాణిస్తున్న ఓ ట్రాక్టర్ గురువారము ప్రమాదవశాత్తు అదుపుతప్పి పక్కనే ఉన్న గుంతలో పడిపోయింది.ఈ సంఘటనలో ఆ ట్రాక్టర్ డ్రైవర్ చొప్పర నాంచారయ్య (44) ఇంజన్ కింద పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.మృతుని భార్య స్వాతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్సై అర్జున్ కేసు నమోదు చేశారు.పెసర్లంకకు చెందిన అన్నంనేని రాజేష్ ప్రమాదానికి గురైన ట్రాక్టర్ యజమానిగా తెలిసింది.

## నీరు- మీరు ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - రేపల్లె : ప్రతి ప్రాణిజీవికి నీరు ఎంతో ముఖ్యమని ఆ నీటిని వృధా చేయకుండా నీటి విలువను,నీటి ఉపయోగాలను తెలుసుకొని వాడుకోవాలని వినియోగించాలని ప్రభుత్వ ఏబిఆర్ డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర విభాగాధిపతి బి.కోటేశ్వరరావు విద్యార్థులకు వివరించారు. గురువారం ఏబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నీరు-మీరు అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. కోటేశ్వరరావు వాటి ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.అలాగే స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎమ్ దాసు మాట్లాడుతూ నీటి ప్రాధాన్యత, నీటి నిల్వలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర సభ్యులు డాక్టర్ ఎమ్ బుజ్జిబాబు, కె.బాలగురవయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాహనం ఢీకొని గేద మృతి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రోడ్డు ప్రమాదంలో పాడి గేద మృతి చెందిన సంఘటన గుళ్ళపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మచిలీపట్నం నుండి ఒంగోలు వైపు వెళుతున్న బొలెరో వాహనం వేగంగా వస్తు రోడ్డు మీద ఉన్న గేదలను బలంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఒక గేద తీవ్ర గాయాల పాలవుగా ఒక గేద మృత్యువాత పడింది.లక్ష రూపాయలు ఖరీదు చేసే గేద చనిపోవడంతో తన జీవనాధారం పోయిందని రైతు కన్నీరు మున్నీరుగా విలపించాడు. సానికులు ప్రమాదానే కారణమైన వాహనాన్ని రైతు ఆపి న్యాయం చేయాలని కోరారు. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు అధికారుల అభినందనలు

విశాలాంధ్ర - కర్లపాలెం : ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ ఎంపికైన కర్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వినూత్న శంషాధి సుభాన సుశీ లను ఎంపీడీవో శ్రీనివాసరావు ఎంఈఓలు మనోరంజని విజయ శ్రీలు అభి నందించారు.అంతర్జాతీయ యోగా డే సన్నాహ కార్యక్రమాల్లో భాగంగా కర్ల పాలెం జడ్పీ హైస్కూల్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ డీవో మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయశ్రీ, ఉపాధ్యా యులు కాగిత ఫ్రాన్సిస్‌ఉదయ్ కుమార్, నక్క సంతోష్, శ్రీనివాస రావు, సుబ్బారెడ్డి,వీర జ్యోతి,భవానీ దేవి పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రేపల్లె : భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ, సోనియా గాంధీల తన యుడు ఏఐసిసి ప్రధాన కార్యదర్శి యువనాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం పట్టణంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఫిషర్ మెన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఫిషర్ మెన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీసీ నాయకులు కోపనాతి నాగబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన వేడుకలను తెలిపారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ సుస్థిరమైన పాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.అంతే కాకుండా ప్రత్యేక హోదా కావాలంటే వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రజలందరూ ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ప్రత్యేక హోదా ఒక కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని నాగబాబు అన్నారు. యువ నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ నాయకులం దరూ సమిష్టిగా ఐకమత్యంతో కృషి చేయాలని నాగ బాబు కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆలూరి నారాయణ, సీనియర్ నాయకులు చక్రపాణి,రేపల్లె పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి నారాయణమూర్తి, కొల్లూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఒంగోలు : లోక్ సభ ప్రతిపక్ష నాయకులు, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ అబ్దుల్ అబ్దుల్ రౌఫ్, షేక్ ఇమామ్ ఆధ్వర్యంలో స్థానిక ఇస్లాంపేట గోరంట్ల మల్టీప్లెక్స్ జంక్షన్లో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్ గౌస్ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తల మధ్యలో కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం మొత్తాన్ని సమానంగా చూస్తూ, ఈ దేశ ప్రజలకు స్వేచ్ఛావాయుల అందించే రాజ్యాంగాన్ని కాపాడాలన్న, బడుగు, బలహీన , వర్గాల అభివృద్ధి చెందాలన్నా, యువత అభివృద్ధి పథంలో నడవాలన్నా రాహుల్ గాంధీ ఈ దేశానికి ప్రధాన కావడం చారిత్రక అవసరమని అన్నారు.ఆరు నెలలపాటు నాలుగు వేల కిలోమీటర్లు భారత్ జోడో యాత్ర పేరుతో ప్రజలతో ఉంటూ, వారి కష్టసుఖాలు తెలుసు కుంటూ పాదయాత్ర చేసి ప్రతి మనిషి బాధలు తెలుసుకున్నారని, రైతులు యువత, మహిళలు,కార్మిక, కర్షకులు అందరి గురించి ఆలోచించి ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలగల పూడి బుజ్జి, ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాయపాటి గిడియన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ అబ్దుల్ సుభాన్, దండుప్రోలు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సీఎంఆర్ఎఫ్ ఆరోగ్య భరోసా

విశాలాంధ్ర - యద్దనపూడి : పేదలకు ఆర్థిక భరోసా సీఎంఆర్ఎఫ్ అని టిడిపి నాయకులు కనపర్తి నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలన అద్భుతంగా ఉందని,వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన పలువురికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫార్సు మేరకు వచ్చిన సీఎంఆర్ ఎఫ్ చెక్కులను లబ్ది దారులకు మండల టీడీపీ కార్యా లయంలో టీడీపీ నాయకులు అందజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత యాడాదిలో ఎంతోమంది పేదలు ఏదో ఒక కారణంతో అనారోగ్యం బారినపడి హాస్పటల్ వైద్య ఖర్చులు నిమిత్తం ఆదుకోవడం కోసం సీఎం చంద్రబాబు ఎంతో దయార్ధ హృదయంతో ఉదారంగా ఆయా కుటుంబాలను ఆదుకోవాలని, అండగా ఉండాలని భావించారన్నారు. యద్దనపూడి గ్రామానికి చెందిన బత్తుల హరిబాబుకు 1,20,000 పిలువు కల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కనపర్తి నాగేశ్వరరావు, సూరిశెట్టి శ్రీనివాసరావు, షేక్ బాజీ కొండలరాయుడు, సతీష్, రావూరి రాధా, ఎం.శ్రీను, వై.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యం

విశాలాంధ్ర - పర్చూరు : యోగతో ఆరోగ్యంగా ఉంటారని యోగ మాస్టర్,ట్రైనర్ మండల పర్యవేక్షణ అధికారి ఉప్పుటూరి హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని నాగులపాలెంలోగల బధిరుల పాఠశాల, శాతవాహన హై స్కూల్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, నూతలపాడులోని విజ్ఞాన్ హైస్కూల్, వృద్ధాశ్రమంలో మొత్తం1000 మంది విద్యార్థినీ, విద్యార్థులకు, వృద్ధులకు యోగపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ రోజూ యోగా చేయడం వల్ల శారీరక మానసిక రుగ్మతల నుండి విముక్తి పొందడమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో నూతలపాడు ఆయుర్వేదం డాక్టర్ డి.శ్రీనివాసరావు, ఎంఈఓ-2 పి.వెంకట రామయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సికిల్ సెల్ అనీమియా వ్యాధిపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - తాళ్లూరు : సికిల్ సెల్ అనీమియా అనేది ఎర్ర రక్త కణాల సమస్య అని తూర్పుగంగవరం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మౌనిక అన్నారు. పీహెచ్‌సీ పరిధిలో సికిల్ సెల్ అనీమియా వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ సాధారణంగా ఎర్ర రక్త కణాలు గుండ్రంగా మృదువుగా ఉండి రక్తనాళాల ద్వారా సులభంగా ప్రవహిస్తాయని చెప్పారు. కాని సికిల్ సెల్ అనీమియా వ్యాధి ఉన్న వారికి ఎర్రరక్త కణాలు గట్టిగా గొడ్డలి ఆకారంలో ఉంటాయని సికిల్ ఆకారపు కణాలు రక్త నాళాలలో చిక్కుకుపోతాయని చెప్పారు. రక్త ప్రవాహాన్ని అడ్డుకుం టాయని, దీని వలన నొప్పి ఇతర సమస్యలు వస్తాయని తెలిపారు. వారసత్వం వలన ఈ వ్యాధి వస్తుందని , వ్యాధి లక్షణాలను, నివారణ చర్యలను వివరించారు. డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, హెచ్ఈఓ చంద్రశేఖర్ బాబు, పీహెచ్ ఎన్ రమణమ్మ, హెచ్‌వీ సుశీల హెచ్ఎస్ గోపి నాయక్, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూములు సింగిల్ ఎల్పీఎంగా విభజన

విశాలాంధ్ర - చీమకుర్తి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వేలో భాగంగా చీమ కుర్తి మండలంలోని 14 డివిజన్లోని భూములు రీ సర్వే పూర్తయినదని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన "అన్నదాత సుఖీభవ, "తల్లికి వందనం" పథకాలు అమలు చేస్తున్న సందర్భంలో ఈ సర్వే పూర్తయిన గ్రామాలలో జాయింట్ ఎల్పీఎంలుగా కొన్ని భూములు ఉన్నాయని, వాటి వలన వారి పథకాలు అప్లై చేసు కొనుటకు చాలా ఇబ్బంది పడుతున్నారని, సుమోటగా యుద్ధ ప్రాతిపదికన జాయింట్ ఎల్పీఎంలుగా ఉన్న భూములు సింగిల్ ఎల్పీఎంగా విభజించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మండలంలో రీ సర్వే పూర్తయిన గ్రామాల్లోని ప్రజలు జాయింట్‌గా ఎల్పీఎం ఉన్న వారు ఈనెల జూన్ 30 లోపల వారి గ్రామ సర్వేయర్ లేదా మండల సర్వేయర్‌ని సంప్రదించి అర్జీ పెట్టుకొని రైతు విస్తీర్ణం మేరకు సింగిల్ ఎల్.పి.ఎం.గా మారి పథకాలకు లబ్ధి పొందగలరని మండల తాసిల్దార్ డి.బ్రహ్మయ్య తెలియజేశారు.

# లారీని ఢీకొన్న బస్సు.. ఒకరు మృతి

విశాలాంధ్ర - సంతమాగులూరు : రహదారి పక్కన ఆగివున్న లారీని ప్రమాదవశాత్తూ ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొనడంతో ఒకరు మృతి చెందారు. ఈ సంఘటన మండలం పరిధిలోని పాతమాగులూరు వద్ద గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. అందిన సమాచారం ప్రకారం తణుకు నుంచి నంద్యాల వెళుతున్న లారీ పాతమాగులూరు వద్ద రోడ్డు పక్కన నిలిపారు. అదే సమయంలో విజయవాడ నుంచి శ్రీశైలం వెళ్తున్న ఆర్టీసీ బస్సు లారీని ఒక్కసారిగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న దూదేకుల హుస్సేన్(54) తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి ఆధార్ కార్డులోని వివరాలు మేరకు అనంతపురం రూరల్ మండలంలోని రాజీవ్ కాలనీకి చెందిన వ్యక్తిగా గుర్తించారు. హుస్సేన్ మృతదేహాన్ని ఓ ప్రైవేటు అంబులెన్స్‌లో నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అదే బస్సులోని మరో ఆరుగురు ప్రయాణికులకు స్వల్ప గాయాల య్యాయి. దీనిపై సమాచారం అందుకున్న సంతమాగులూరు పోలీసులు ఎస్సై పట్టాభిరామయ్య తన సిబ్బందితో ఘటనాస్థలికి వెళ్లి పరిశీలించారు. 108 వాహన సిబ్బందికి సమాచారం ఇవ్వగా హుటాహుటిన వారు ప్రమాదస్థలికి వెళ్లి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నరసరావుపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

**- మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు :**

చనిపోయిన దూదేకుల హుస్సేన్ భార్య ఆషాబి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిర్యాదులో వివరాలు ఇలా ఉన్నాయి. ఆషాబి భర్త హుస్సేన్, ఆయన స్నేహితుడు అబ్దుల్ దౌలా ఇరువురు ఈనెల 17న వ్యక్తిగత పనుల నిమిత్తం విజయవాడకు వెళ్లారు. పని ముగించుకుని తిరుగు ప్రయాణంలో మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ ఎక్కుటకు వెళ్లగా, అక్కడ ఒక బెర్త్ మాత్రమే ఉండడంతో అబ్దుల్ దౌలా ట్రైన్‌లో వెళ్ళాడు. హుస్సేన్ మాత్రం బస్సులో అనంతపురం బయలుదేరారు. పాత మాగులూరు పొలిమేర వద్ద ఆగివున్న లారీని బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా అతివేగంతో లారీని ఢీకొనడంతో 3వ సీటులో కూర్చుని ఉన్న హుస్సేన్‌కు ముందు సీటు తగిలి తలకు బలమైన గాయమైంది. దీంతో ఆయన బస్సులోనే చనిపోయాడు. హుస్సేన్ మృతదేహానికి పోస్టుమార్టం చేసి బంధువులకు అప్పగించారు. ఈ ఘటనపై ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## విత్తన దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర - తాళ్లూరు : తూర్పుగంగవరంలో విత్తన దుకాణాలను గురువారం వ్యవసాయాధికారి ప్రసాద రావు విస్తృత తనిఖీలు నిర్వహించారు. బాలాజీ, సూర్య సీడ్స్‌ను పరి శీలించి విత్తన నిల్వల రికార్డులను, స్టాకు వివరాలను చూశా రు. శాంపిల్స్ సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపినట్లు వ్యవసాయాధికారి ప్రసాద్ రావు తెలిపారు.

## వైసీపీ నేతల దాడిపై ఎరిక్షన్ బాబు ఖండన

**- క్షతగాత్రులను పరామర్శించి, మెరుగైన వైద్యం అందేలా చర్యలు**

విశాలాంధ్ర - పెద్ద దోర్నాల : దోర్నాల మండలం చిన్నగుడిపాడు గ్రామంలో వైసీపీ నేతలు టీడీపీ శ్రేణులపై బుధవారం రాత్రి బోరు విషయంలో గొడవపడి దాడి చేసిన సంఘటనలో, గాయపడిన వారిని టీడీపీ నాయకులు పెద్ద ఆంజనేయులు, చిన్న ఆంజనేయులును నరసరావుపేట లోని అరవింద బాబు ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. టీడీపీ శ్రేణులపైవైసీపీనేతల దాడులను ఎరిక్షన్ బాబు ఖండించారు.

## స్మార్ట్ జన్ విద్యార్థినికి వరల్డ్ గిన్నిస్ రికార్డు

విశాలాంధ్ర - సింగరాయ కొండ : వరల్డ్ గిన్నిస్ బుక్ రికార్డు నమోదులో సింగరాయకొండ మం డల పరిధిలోని స్మార్ట్ జన్ గ్లోబల్ స్కూల్‌లో 5వ తరగతి చదువు తున్న కె వి సాయి ఆరాధ్య అను విద్యార్థిని భారత్ ఆర్ట్స్ అకాడమీ, హైదరాబాద్ తరపున ది లార్జెస్ట్ కూచిపూడి నృత్యంలో వరల్డ్ గిన్నిస్ రికార్డులో తన పేరును నమోదు చేసుకున్నట్లు స్మార్ట్ జన్ గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ గీతా రాణి గురు వారం ప్రత్యేక సమావేశంలో తెలియజేశారు. చిన్న వయసులో వరల్డ్ గిన్నిస్ రికార్డు నమోదు చేయడం అద్భుతమని ఆరాధ్యను వారి తల్లిదండ్రులను గీతా రాణి అభినందించారు. ఈ సందర్భంగా ఆరాధ్యకు స్మార్ట్ జెన్ ప్రిన్సిపాల్, టీచింగ్ స్టాఫ్ అభినందనలు తెలియజేయడంతో పాటు మన ప్రాంత వాసిగా గిన్నిస్ రికార్డు సాధించి నందుకు సింగరాయకొండ ప్రజలు కూడా ఆ విద్యార్థి నికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## లా సెట్‌లో 'శ్రీ ప్రతిభ' విద్యార్థి సత్తా

విశాలాంధ్ర - ఒంగోలు : శ్రీ ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థి సుంకె యస్వంత్ స్టేట్ ర్యాంక్ 133 ఆంధ్రప్రదేశ్ లాసెట్ -2025లో ప్రతిభ కనబరిచి ఐదు సంవత్సరాల ఎల్ఎల్‌బి కోర్సుకు అడ్మిషన్ పరీక్షలోఅత్యుత్తమ ఫలితాన్ని సాధించాడు. ఈ విజయాన్ని పురస్కరించుకుని, శ్రీ ప్రతిభ విద్యా సంస్థల అధినేత నల్లూరి వెంకటే శ్వర్లు (చైర్మన్), నల్లూరి సీతా రామాంజనేయులు (వైస్ చైర్మన్) సంస్థ సి ఈ ఓ నల్లూరి జయప్రకాశ్ నారాయణ్ విద్యార్థిని అభి నందిం చారు. ఈ ఫలితం కళాశాల ఖ్యాతిని మరింత పెంచుతూ, ప్రతిభతో పాటు శిక్షణా నాణ్యతను ప్రతిబింబిస్తున్నదని వారు పేర్కొన్నారు.

## కంచర్ల రామయ్య మృతికి ఎమ్మెల్యే ఏలూరి సంతాపం

విశాలాంధ్ర - మార్టూరు : సీనియర్ జర్నలిస్ట్ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు, ఉమ్మడి ప్రకాశం జిల్లా కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. విద్యాభివృద్ధికి సమాజాభివృద్ధికి, రామయ్య కృషి మరువలేనిదన్నారు. వివిధ దినపత్రికల్లో సీనియర్ జర్నలిస్టుగా పనిచేసిన రామయ్య పలు సమస్యలపై తన కలం ద్వారా ప్రజల గళాన్ని వినిపించారన్నారు. ఎంతోమందిని విద్యావంతులుగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ఎందరినో జర్నలిస్టులుగా తీర్చిదిద్ది, యూనియన్‌లో క్రియాశీలకంగా వ్యవహరించారన్నారు. రామయ్య మృతి ఆయన కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

**ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ**

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం, అందరి జీవితాల్లో యోగా సాధన భాగం కావాలని బాపట్ల నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పిలుపునిచ్చారు. అందరి జీవితాల్లో యోగా భాగం కావాలని ఒత్తిడి నుంచి ఉపశమనం పొందాలంటే యోగ సాధన ప్రతి ఒక్కరికి తప్పనిసరి అన్నారు. ఈ నెల 21అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా బాపట్ల నియోజకవర్గం బాపట్ల మండలం సూర్యలంక బీచ్ ఆవరణలో శని వారం ఉదయం 6:00 గంటలకు 10వేల మందితో యోగా కార్యక్రమం నిర్వహించబతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం యోగ సాధనతో శరీర దృఢత్వంతో పాటు మానసిక ఆనందాన్ని పొందవచ్చున్నారు. యోగ పూర్వీకులు మనకు ఇచ్చిన ఆస్తి సంపద న్నారు. ఇటు వంటి యోగ ప్రక్రియను భారతదేశానికే పరి మితం కాకుండా ప్రపంచానికి పరిచ యం చేస్తే బాగుం టుందని, ప్రపంచ మంతా యోగ పట్ల ఆకర్షితులు అవ్వటానికి అంతర్జాతీయ యోగా దినోత్సవం పనికి వస్తుందని భారత ప్రధాని నరేంద్ర మోడీ ఐక్య రాజ్య సమితికి ప్రతిపాదించారని ఆయన తెలిపారు. అందుకు ఐక్యరాజ్య సమితి ఆమోదించి జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజక వర్గ ప్రజలు హాజరు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. యోగా వలన ఆరోగ్యం, మానసికస్థితి, శరీర దారుఢ్యం మెరుగుపడు తుందని ఆయన తెలిపారు.

విశాలాంధ్ర - దర్శి : ప్రతి నిత్యం యోగ చెయ్యడం వలన విద్యార్థుల్లో ఏకాగ్రతతో పాటు ఆరోగ్యం మెరుగు పడుతుందని యోగ గురువు గొర్రె పాటి వేణు మాస్టర్ అన్నారు. గురువారం అంతర్జా తీయ యోగా దినోత్స వం' సందర్భంగా కట్ట శింగన పాలెం ప్రాథ మిక పాఠశాలలో యోగా శిక్షణలో విద్యార్థులు 'గ్రూప్ యోగా' ప్రదర్శన చేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకరరావు మాట్లాడుతూ నిత్యం యోగా చేస్తే విద్యార్థులలో ఆరో

గ్యంతో పాటు ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంపొందు తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి. వేణు, సి హెచ్. హైమావతి, ఎం. శ్రీనివాసులు, రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పొగాకు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - యర్రగొండపాలెం : పర్చూరులో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నల్ల బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరపు అచ్చెన్నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలతో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడుకు ఎరిక్షన్ బాబు వినతిపత్రం అందజేశారు. రైతుల వద్ద ఉన్న ప్రతి పొగాకు బేలుకు గిట్టుబాటు ధర ఇచ్చి ప్రభుత్వం కొనడం జరుగుతుందని రైతులు ధైర్యంగా ఉండాలని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

## మద్యం దుకాణాల్లో తనిఖీలు



విశాలాంధ్ర - చీమకుర్తి : చీమకుర్తిలోని పలువు మద్యం షాపుల్లో బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఎక్సైజ్ సీఐ సుకన్య ఇన్స్పెక్టర్ నరేష్ కలిసి తనిఖీలు నిర్వహించారు. మద్యం ధరలను ఎమ్మార్పీ రేట్లకే విక్రయించాలని నిర్వాహకులతో అన్నారు. సమయపాలన పాటించాలని సూచించారు. ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరలకు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## కంచర్ల రామయ్య మృతికి మాగుంట సంతాపం

విశాలాంధ్ర - ఒంగోలు : సీనియర్ జర్నలిస్ట్, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజి అధినేత కంచర్ల రామయ్య మరణ వార్త తనను ఎంతో దిగ్భ్రాంతి కలిగించినట్లు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయం ఢిల్లీలో తనకు తెలిసిన వెంటనే ఆయన కుమారుడు, యం.ఎల్. సి. కంచర్ల శ్రీకాంత్‌తో ఫోనులో మాట్లాడినట్లు తెలిపారు. కంచర్ల రామయ్య జర్నలిస్ట్‌గా ప్రజలకు, ఇంజినీరింగ్ కాలేజి అధినేతగా విద్యార్థి లోకానికి ఎనలేని కృషిచేసి ప్రజా నేతగా మంచి గుర్తింపు పొందారు. మంచితనానికి - మానవత్వానికి ఆయన నిలువెత్తు నిదర్శనం. ఆయన లేని లోటు జిల్లా ప్రజానీకానికి, విద్యార్థులకు తీరని లోటని ఆత్మకు శాంతి కలగాలని సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబానికి ప్రఘాడ సానుభూతి తెలిపారు.

## కొండారెడ్డికి మాజీ మంత్రి సురేష్ నివాళి

**విశాలాంధ్ర :** మండలంలోని చెరువు కొమ్ము పాలెం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జడ్డు కృష్ణారెడ్డి తండ్రి కొండారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. దీంతో వైస్సార్ సీపీ పీఏసీ సభ్యులు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గురువారం ఇంటికి వెళ్లి కొండారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ మాజీ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు చిలుకల కొండారెడ్డి, పోలక వెంకటరెడ్డి, భూమిరెడ్డి వాసుదేవ రెడ్డి, ముత్తంగి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## లాసెట్‌లో కలికివాయ విద్యార్థి ప్రతిభ

**విశాలాంధ్ర - సింగరాయకొండ :** కందుకూరు ఆక్స్ఫర్డ్ జూనియర్ కళాశాలలో రెగ్యులర్ ఇంటర్మీడియట్ కంప్లీట్ చేసుకున్న విద్యార్థి సింగరాయకొండ మండలం కలికివాయ గ్రామానికి చెందిన మిడసల కారుణ్య రాజు స్టేట్ ర్యాంక్ 256 ఆంధ్రప్రదేశ్ లా సెట్ -2025లో ప్రతిభ కనబరిచి 5 సంవత్సరాల ఎల్ఎల్‌బికోర్సుకు అడ్మిషన్ పరీక్షలో అత్యుత్తమ ఫలితాన్ని సాధించాడు. గురువారం ప్రత్యేక సమావేశంలో తెలిపారు. లా మీద మక్కువతో ఏకోచింగ్ లేకుండా తండ్రి ప్రొఫెసర్ ఆనంద రావు గైడ్ లైన్స్‌తో కష్టపడి చదివి ఈ విజయాన్ని సాధించినట్లు తండ్రి ఆనంద్ రావు తెలిపారు. తండ్రి ఇచ్చిన గైడ్నెన్స్‌తోపాటు కందుకూరు ఆక్స్ఫర్డ్ జూనియర్ కళాశాలలో విద్యా నైపుణ్యం పాటు క్రమశిక్షణ అలవర్చారని విజేత మిడసల కారుణ్యరాజు అన్నారు. విద్యా సంస్థ యాజమాన్యం విద్యార్థిని అభినందించారు. ఈ ఫలితం కళాశాల ఖ్యాతిని మరింత పెంచుతూ, ప్రతిభతో పాటు శిక్షణా నాణ్యతను ప్రతిబింబిస్తున్నదని విద్యార్థి తండ్రి డాక్టర్ ఆనంద్‌రావు పేర్కొన్నారు.

## మామిడిపండా .. మేడి పండా..!

**విశాలాంధ్ర - చెరుకుపల్లి :** మామిడి పండు చూడు మేలిమిగా ఉండు దానిని కోసి చూడు లోపల అంతా పురుగు లుండు అన్న చందంగా ప్రస్తుతం మార్కెట్లో దొరికే మామిడికాయల పరిస్థితి ఉంది. పల్లెల్లో రారాజుగా పిలిచే మామిడి కాయ అంటే మక్కువ లేనివారు ఉండరు. ఈ సీజన్లో మామిడికాయ లేకుండా భోజనం ముగించేవారు చాలా తక్కువ. అలాంటి మామిడి కాయ రాను రాను తన ఉనికిని కోల్పోతూ ప్రజల ఆరోగ్యంతో చేలగాట మాడుతుంది. కాయలు చూడటానికి మెరుస్తూ చాలా బాగా కనిపిస్తున్నప్పటికీ తిందామని కోసి చూడకుండా తిన్నామా అంతే సంగతులు ఆసుపత్రి పాలే.కాయలు జన్యులోపమ లేక రసాయనాల కలయికతో ఇలా రూపాంతరం చెందుతు న్నాయా తెలియక ప్రజలు తికమక చెందుతున్నారు. ప్రస్తుతం దుకాణాలలో కేజీ పళ్ళ ధర రూ.100 నుండి రూ.150ల వరకు అమ్ముతున్నప్పటికీ అవి బాగుంటాయి అన్న గ్యారెటీ లేదు. నూజివీడు, ఉలవపాడు గ్రామాలకు చెందిన మామిడికాయలకు మార్కెట్లో విపరీతమైన గిరాకీ ఉంది. ఈనెల వచ్చే నెల సగభాగం మాత్రమే లభించే మామిడి కాయలు తినలేని పరిస్థితులలో రేట్ల విషయంలోనూ,కాయల విషయంలోనూ ప్రజలను భయపెడుతున్నాయి. కాయపైకి చూసేందుకు మంచి రంగుతో చూపరులను ఆకర్షిస్తూ ఉంటాయి. బాగున్నాయి కదా అని దుకాణదారుడు చెప్పిన ధరకు కొని తిందామని చూస్తే లోపల భాగమంతా పురుగుల తోను, బుర్ర దగ్గర నల్లటి మచ్చలు ఏర్పడి కనిపిస్తున్నాయి. పళ్ళ దుకాణదారులు కాయలను త్వరగా పండించేందుకు, మంచి రంగు కనపడేందుకు రసాయనాలు కలుపుతున్నారని వింటున్నప్పటికీ వీటిపై చర్యలు తీసుకుంటున్న అధికారులు కరువయ్యారు. తెలియక పొరపాటుగా ఈ కాయలు తిన్నామా ఆసుపత్రిపాలైనట్లే. అధికారులు తక్షణమే స్పందించి ఈ కాయలను పరిశీలించి ప్రజ లను అప్రమత్తం చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది.లేదంటే ప్రజలు డబ్బుతో పాటు ఆరో గ్యాన్ని కూడా కోల్పోవాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి.

# యోగా కార్యక్రమాన్ని విజయవంతగా నిర్వహించాలి

## కలెక్టర్లకు చంద్రబాబు ఆదేశం

**విశాలాంధ్ర - ఒంగోలు :** ఈ నెల 21న జరిగే అంతర్జాతీయ యోగ కార్యక్రమం విజయవంతగా నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా యోగాంధ్ర కార్యక్రమం, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఒంగోలు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, డిఆర్ఓ చిన ఓబులేసు, జడ్పీ సీఈవో చిరంజీవి, కిరణ్ కుమార్, డిఆర్డీఏ, మెప్మా పిడిలు నారాయణ, శ్రీహరి, బీసీ కార్పోరేషన్ ఈడి వెంకటేశ్వరరావు, పశు సంవర్ధక శాఖ జేడి రవి కుమార్, ఆర్ఐఓ సైమన్ విక్టర్, ఆయుష్ అధికారులు డా.భీమ్ నాథ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా అధికారులతో మాట్లాడుతూ ఈ నెల 21న జిల్లాలో జరిగే అంతర్జాతీయ యోగ కార్యక్రమానికి సంబంధించి అన్నీ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టడంతో పాటు నిర్దేశించిన విధంగా యోగ ప్రదేశాల రిజిస్ట్రేషన్, ఇంచార్జీల మ్యాపింగ్ ప్రక్రియను వందశాతం పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

# యోగా ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**విశాలాంధ్ర - ఒంగోలు :** అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మినీ స్టేడియంను సందర్శించి ఈ నెల 20వ తేదీన స్వయం సహాయక సంఘాల సభ్యులతో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. సుమారు 5 వేల మంది స్వయం సహాయక సంఘాల మహిళలు యోగ కార్యక్రమానికి హాజరవుతు న్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాల సభ్యులతో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి యోగ కార్యక్రమం ఏర్పాట్లను, ఈ నెల 21న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమం ఏర్పా ట్లన్నీ పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ భారత ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనుచున్నారని, అదే రోజు రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మంది ప్రజలు ఈ యోగ కార్యక్రమంలో పాల్గొనబోతున్నట్లు తెలిపారు. మన జిల్లాలో 11 లక్షల మంది ప్రజలు రిజిస్ట్రేషన్ అయివున్నారని, 6458 ప్రదేశాలను గుర్తించామని తెలిపారు. ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు పెద్ద ఎత్తున 21న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి చినఓబులేసు, ఆర్ డి ఓ శ్రీమతి లక్ష్మీ ప్రసన్న, మెప్మా, డిఆర్డిఏ పిడి లు శ్రీహరి, నారాయణ, పశు సంవర్ధక శాఖ జేడి రవికుమార్ పాల్గొన్నారు.

# సివిల్ రైట్స్ డే చేయని ప్రభుత్వం..యోగాడేలు జరపటమా..?

## నీలం నాగేంద్రరావు డిమాండ్

**విశాలాంధ్ర - ఒంగోలు :** ఈ నెల 21న రాష్ట్ర వ్యాప్తంగా ప్రధానమంత్రి మోడీ మెప్పు కోసం యోగాంధ్ర జరుపుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు రాజ్యాంగం నిషేధించిన అస్పృశ్యత నిర్మూలన ఆంధ్ర కార్యక్రమం చేపట్టాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు డిమాండ్ చేశారు. అంటరానితనం నిర్మూలనకు గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు జీవోలుగా ఇచ్చిన చంద్రబాబు ప్రతి నెల 30వ తేదీన మండల స్థాయిలో జరపవలసిన సివిల్ రైట్స్ డే జరపకుండా వైజాగ్ లో ప్రధానమంత్రి సమక్షంలో యోగ డే జరపడం చంద్రబాబు సనాతన ధర్మ పరిరక్షణకు నిదర్శనం అన్నారు. నాగాలాండ్, మణిపూర్ లో క్రైస్తవులను ఊచ కోత జరిపితే సంవత్సరం అయినా అటువైపు కన్నెత్తి చూడని మోడీ యోగాంధ్ర పేరిట విశాఖపట్నంకి రావడం సిగ్గు చేటు అన్నారు. శారీరక శ్రమ చేసేవారికి యోగాసనాలతో పని లేదన్నారు. కూలి పని చేసుకునే పేదలకు జీవితమంతా యోగాసనాలేనన్నారు. శారీరక శ్రమ లేని ధనవంతులు భూస్వాములకు మాత్రమే యోగాసనాలు అవసరమన్నారు. కరోనా సమయంలో కూడా కరోనా నివారణ కోసం శాస్త్రీయమైన వైద్య విధానాలు అవలంబించకుండా మోడీ ప్రభుత్వం దేశ ప్రజలను వెర్రి పువ్వులను చేసిందన్నారు. కరోనా నివారణకు ఇళ్లలో టార్చ్ లైట్లు దీపాలు వెలిగించాలని ప్లేట్లు కొట్టి శబ్దం చేయాలని బిజెపి పార్టీ మోడీ దేశ ప్రజల చెవిలో మూఢనమ్మకపు పువ్వులు పెట్టారన్నారు. ప్రభుత్వ వైఫల్యం వలన కరోనా సమయంలో ఎంతోమంది ప్రజలు వైద్య సదుపాయం లేక దుర్మరణం చెందారన్నారు. కరోనా వలన చనిపోయిన వలస కూలీలకు నష్టపరిహారం చెల్లించాలని సుప్రీంకోర్టు ఆదేశిస్తే కరోనా వలన చనిపోయిన వారి లెక్కలు తమ వద్ద లేవని ప్రభుత్వాలు చేతులెత్తేసాయన్నారు. సనాతన హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా యోగ డే వేడుకలు కూటమి ప్రభుత్వం జరుగుతుందన్నారు. లక్షల మందితో యోగడే జరిపి గిన్నిస్ రికార్డు పొందాలని కూటమి ప్రభుత్వం ఉవ్విళ్లూరుతుందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు ఏడాది పాలన ముగిసిన గత సంవత్సరం ఎస్సీ కార్పొరేషన్ కు మంజూరు చేసిన 431 కోట్ల ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. మరలా ఈ ఆర్థిక సంవత్సరం ఎస్సీ కార్పొరేషన్ రుణాల పేరిట 50 సంవత్సరాల వయసు అర్హతతో రుణాలు దక్కకుండా ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల కంటే ఘోరంగా రూల్స్ పెట్టి మరల ఎస్సీ ఎస్టీ రుణాల ప్రక్రియను ఆపేసారన్నారు. అట్టహాసంగా ఏప్రిల్ 11 పూలే జయంతి నాడు బీసీల తో పాటు కాపు తదితర అగ్ర కులాలకు మంజూరు చేసిన రుణాల ప్రక్రియ కూటమి ప్రభుత్వం పబ్లిసిటీ స్టంట్‌గా మిగిలిపోయింది అన్నారు. గ్రామాలలో తాగునీరు పొలాలకు సాగునీరు కోసం కృషి చేయకుండా నదులకు జలహారతి పేరిట మోడీ ప్రభుత్వం ప్రజల్ని మత్తోన్మాదులుగా తయారు చేస్తుందన్నారు. పుణ్యం పేరిట శవాలు తేలియాడే గంగా నదిలో హిందుత్వాన్ని వ్యాపింప చేయటం కోసం కోట్లు ఖర్చుపెట్టి కుంభమేళ మోడీ ప్రభుత్వం జరిపిందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజ్యాంగబద్ధంగా ఇవ్వవలసిన సబ్సిడీ రుణాలు కూడా ఇవ్వని కూటమి ప్రభుత్వం వందల కోట్లు ఖర్చుపెట్టి సనాతన ధర్మ ఆచరణలో భాగంగా యోగాంధ్ర పేరిట విన్యాసాలు చేయటం తగదన్నారు. ప్రతి నెల 30వ తేదీన మండల స్థాయిలో జరపవలసిన సివిల్ రైట్స్‌డేని జరపని చంద్రబాబు ప్రభుత్వం ప్రధాన మంత్రి మోడీ మెప్పు కోసం వందల కోట్లు దుర్వినియోగం చేస్తూ యోగ డేలు జరగటం కూటమి ప్రభుత్వ బానిసత్వ పాలనకు సనాతన ధర్మ ఆచరణకు దర్పణం అని నీలం నాగేంద్రరావు ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య జిల్లా కార్యదర్శి కాకుమాను రవి, కసుగుర్తి రాజు, ఆనంద్ తదితరులున్నారు.